


శనివారం 08 ఫిబ్రవరి 2025 , పేజీలు 04

అదిలాబాద్ - మంచిర్యాల



సూర్య
www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్


# జిల్లా ఆస్పత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే





**ఆసిఫాబాద్, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా ప్రధాన ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు రోగులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకునడంతో పాటు మందుల పంపిణీ పై సమాచారం తీసుకున్న తర్వాత ఆస్పత్రిలో ప్రసవాల గురించి వాకబు చేసి వివరాలు అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు. ప్రభుత్వం పేద రోగుల వైద్యానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని వాటిని క్షేత్రస్థాయిలో అందేలా చూడాలన్నారు. జిల్లాలో జరిగే ప్రతి ప్రసవం ఆసుపత్రిలో జరిగే విధంగా వైద్య సిబ్బంది చూడాలన్నారు. దీనికోసం గర్భం దాల్చిన మహిళలను గుర్తించి వారికి తొమ్మిది నెలలపాటు అవసరమైన పౌష్టికాహారం అందించడంతోపాటు సుఖప్రసవానికి సిబ్బంది కృషి చేయాలన్నారు. అప్పుడే వైద్య సేవలపై సాధారణ ప్రజలకు నమ్మకం కలుగుతుందని అన్నారు. జిల్లా ఆస్పత్రికి వచ్చే రోగులకు అత్యవసరమైతే తప్ప వేరొక చోటికి పంపించకూడదన్నారు. జిల్లా ఆస్పత్రిలో ఉన్న సౌకర్యాలను రోగులకు పూర్తిస్థాయిలో అందేలా చూడాలన్నారు. డయాలసిస్ సెంటర్ ను సందర్శించి అక్కడి రోగులతో మాట్లాడి వారికి సరైన సౌకర్యాలు అందించాలన్నారు. ప్రతిష్టాత్మకంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత వైద్యులపై ఉంటుందన్నారు. సేవలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న 320 పడకల ఆసుపత్రిని పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. పనులు ఎప్పటి వరకు పూర్తయ్యే అవకాశం ఉందని విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ ప్రవీణ్, ఇతర సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలను

# తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 7, సూర్యా మేజర్ న్యూస్**

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన సందర్భంలో మండల కేంద్రంలోని జెడ్పిఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల . పాఠశాలలోని వంటగదిని అలాగే



పిల్లలకు వండి పెడుతున్న వంటలను శుక్రవారం పరిశీలించి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, వంట చేసే వారికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జాఫర్ అహ్మద్, ఎంఈఓ జయరాజ్, డిటీ మడావి దౌలత్ రావు, గిర్ధవారి తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ పత్తి కొనుగోలు మూడు రోజులు నిల్పివేత

## - మార్కెట్ శాఖ కార్యదర్శి ఇర్ఫాన్ అహేమద్ ఖాన్

**జైనూర్ ఫిబ్రవరి 7 మేజర్ సూర్య న్యూస్**




జైనూర్‌లో మూడు రోజులు సిసిఐ పత్తి కొనుగులు నిల్పివెస్తున్నట్లు జైనూర్ వ్యవసాయ మార్కెట్ శాఖ కార్యదర్శి ఇర్ఫాన్ అహేమద్ ఖాన్ తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జైనూర్ మార్కెట్ ఫారిది లోని రెండు జిన్నింగ్ మిల్ లలో పత్తి నిల్వ అధికంగా ఉండటం వలన మూడు రోజులు అనగా శనివారం నుంచి సోమవారం వరకు పత్తి కొనుగోళ్ళు నిల్పివేస్తున్నాట్లు తెలిపారు. ఇట్టి విషయాని రైతులు గమనించాలని కోరారు పున ప్రారంభం తేదీ మరల తెలియజేస్తామన్నారు

### మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

# విద్యార్థినులకు అవగాహణ

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 7, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, బెల్లంపల్లి మండలం తాళ్ళ గురజాల, కాసిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం వేరు వేరు కార్యక్రమాల్లో పలు అంశాలపై విద్యార్థినులకు అవగాహణ కల్పించారు. మహిళా హబ్ జెండర్ స్పెషలిస్ట్ మౌనిక, విజయ ఫైనాన్షియల్ లిటరసీ లిప్సిక లు, భేటి బచావో భేటి పడావో, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, సఖీ సర్వీసెస్ హెల్ప్ లైన్ నంబర్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ నం 1098, పోలీస్ హెల్ప్ లైన్ నం 100,చైల్డ్ ఎడ్యుకేషన్, సైబర్ క్రైమ్, తదితర అంశాలపై అవగాహణ కల్పించారు. విద్యార్థినిలు బాగా చదువుకుని అభివృద్ధి లోకి రావాలని, తల్లి తండ్రులు, గురువులకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లచ్చయ్య, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



### పంచాయతీల్లో ఇంటిపన్ను వసూలు

# వందశాతం పూర్తి చేయాలి

## - వేసవిలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

2లో








### అగ్ని ప్రమాదాలపై

# ప్రత్యేక దృష్టి సారించాలి

## - ఎఫ్డిపిటి శాంతారామ్

**జన్నారం, ఫిబ్రవరి 08, సూర్య మేజర్ న్యూస్ :**

వేసవికాలం ప్రారంభం కాబోతుందని అడవిలో తరచుగా జరిగే అగ్ని ప్రమాదాలపై సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని మంచిర్యాల్ ఎఫ్ డి పి టి శాంతారాం పేర్కొన్నారు. శుక్రవారం జన్నారం టిడిపిలో జరిగిన సవాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో గల డీఎఫ్ఓ, ఎఫ్డిఓ, రేంజ్ ఆఫీసర్ల సమావేశంలో ఎఫ్డిపిటి శాంతారాం పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ స్టడీస్ బెంగళూరుకు చెందిన నరేంద్రన్ కోదండపాణి సైతం పాల్గొని అగ్నిప్రమాదాలపై వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఏ రకంగా స్పందించాల్సిన తీరును వారు వివరించారు. మంటలు ఎగిసి పడినప్పుడు ప్రాణాలను కాపాడుకుంటూ చల్లార్చాలన్నారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు. అడవికి వెళ్ళినప్పుడు అలసట రాకుండా త్రాగునీరు తప్పకుండా వెంట తీసుకువెళ్లాలని, అలాగే బరువైన వస్తువులను శరీరంపై ఉంచుకోవద్దన్నారు. సమావేశం అనంతరం గోండు గూడా బీట్ లో పై అధికారులు పర్యటించి ప్రమాదాలు జరిగే విధానాన్ని ప్రత్యక్షంగా అగ్ని తగలబెట్టి చల్లార్చే విధానాన్ని చూపించారు. ఈ సమావేశంలో మంచిర్యాల్ డీఎఫ్వో శివ్ ఆసిస్ సింగ్, శిక్షణ ఐ ఎస్ ఎస్ అధికారి చిన్న, ఉట్నూర్, కాగజ నగర్, మంచిర్యాల్, ఎఫ్డి వోలు శరత్ చందర్, సుశాంత్, సర్వేశ్వర్ రావు, ఎఫ్ ఆర్ ఓ సుష్మారావు, కారం శ్రీనివాస్, అప్పలకొండ సుభాష్, పూర్ణచందర్, శివకుమార్, ఎక్బాల్, అనిత తదితరులున్నారు.





## రమా భాయి అంబేద్కర్ జయంతి వేడుకలు

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 07,సూర్య మేజర్ న్యూస్:**

అంబేద్కర్ మండల యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మాతా రమా భాయి అంబేద్కర్ 127 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి వందనం చేశారు. అనంతరం సంఘం అధ్యక్షులు ముల్కల రాందాస్ మాట్లాడుతూ భారత



రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సతీమణి రామా భాయి అంబేద్కర్ జీవితం ప్రతి మహిళకు ఆదర్శమన్నారు. అంబేద్కర్ అమెరికా లో చదువుకునే రోజుల్లో ఎన్నోసార్లు డబ్బులు సరిపోకపోతే రామా భాయి అంబేద్కర్ వివిధ రకాల పనులు చేసి, కొన్నిసార్లు పస్తులు ఉండి కూడా అవసరమైన డబ్బులు సర్దుబాటు చేసిందని గుర్తు చేసుకున్నారు. తన నలుగురు పిల్లలను పోగొట్టుకుని నేడు బహుజన సమాజానికి హక్కులు, అధికారాలు అందించిన అంబేద్కర్ వ్యక్తిత్వ వికాసంలో రామా భాయి పాత్ర మరువలేనిదన్నారు.అంబేద్కర్ రచించిన 'థాట్స్ ఆన్ పాకిస్తాన్' గ్రంథాన్ని రామా భాయి అంబేద్కర్ కు అంకితం చేశారన్నారు. సాధారణ అంబేద్కర్ నుంచి డాక్టర్ అంబేద్కర్ గా మారడానికి రామా భాయి అంబేద్కర్ చేసిన త్యాగమే కారణమన్నారు.ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భైరం రవి, జిల్లా నాయకులు చాతరాజు రాజన్న,ధర్మన్న, నారాయణ,బీ సీజేఏసీ నాయకులు హనుమండ్ల శంకర్,మాజీ మండలాధ్యక్షుడు నర్సయ్య,నాయకులు పెండెం సత్తన్న,చుంచు రమేష్,శామన పెల్లి కిషన్,మినుముల జనార్దన్,అడ్లూరి దేవేందర్,శ్రీధర్,మహేందర్, బానేష్ తదితరులు పాల్గొన్నారు.

## 62 వాహనాలు స్వాదినం చేసుకున్న పోలీసులు

**నిర్మల్ ఫిబ్రవరి 7, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండలం చిట్యాల గ్రామంలో శుక్రవారం ఉదయం ఏఎస్పీ రాజేష్ మీనా ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఎలాంటి అనుమతులులేని 58 బైక్ లు, 4 కార్లు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహన



దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. నేరాలు జరకుండా గ్రామాల్లో ప్రధాన కూడల్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఏఎస్పీ రాజేష్ మీనా మాట్లాడుతూ సైబర్ క్రైమ్, డయల్ 100, రహదారి ప్రమాదాలు, తదితర విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో గ్రామీణ సీఐ, ఎస్సై, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు పి ఎస్ బి ఎరువులను వాడుకోవాలి

**సోన్, ఫిబ్రవరి 7 సూర్యా మేజర్ న్యూస్:**

రైతులు పాస్పెట్ సోల్యూబిలైజింగ్ బ్యాక్టీరియ(పి ఎస్ బి) ఎరువులను వాడాలని, ఇది నేలలోని బ్యాక్టీరియాను కరగదీయు జీవన ఎరువు అని ఏఈఓ ఉమామహేశ్వరి తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం సోన్ రైతు వేదికలో మాట్లాడుతూ నేలలో సహజసిద్ధంగా ఉండు భాస్వరం మొక్కలకు అందాలి అంటే పిఎస్బి ఎరువులను వాడుకోవాలని రైతులకు సూచించారు. కాంప్లెక్స్ రూపంలో రైతులు నేలలో వేయు భాస్వరం 60 శాతం మొక్కకు అందదు దానివల్ల భాస్వరం వృధా అవుతుందని తెలిపారు.ఆర్థికంగా నష్టం వాటిల్లి నేల పాడవుతుంది.పిఎస్బిని భూమికి అందించినట్టయితే 1 శాతం భాస్వరం కూడా వృధా కాదు అలాగే భాస్వరం ఎక్కువగా వేయాల్సిన అవసరం ఉండదు,ఖర్చు తగ్గించుకోవచ్చు అని ఆమె తెలిపారు.పిఎస్బి ప్యాకెట్లు సోన్ రైతు వేదికలో అందుబాటులో ఉన్నాయి. కావాల్సిన రైతులు సంప్రదించలని కోరారు.



### అగర్గుడాలో పోలీసులు ఆధ్వర్యంలో

## పోరు కన్నా ఊరు మిన్న కార్యక్రమం

### - లొంగిపోతే ప్రభుత్వం నుండి వచ్చే అన్ని ప్రయోజనాలు అందేలా చూస్తాం- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

**పెంచికల్ పేట్, జనవరి 07,సూర్య మేజర్ న్యూస్**

మావోయిస్టులు వనం వీడి జనంలోకి రావాలని కొమరం భీమ్




ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పెంచికల్ పేట్ మండలంలోని అగర్గుడా గ్రామంలో శుక్రవారం పోరు కన్నా ఊరు మిన్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం అగర్ గూడా గ్రామానికి చెందిన మావోయిస్టు సభ్యురాలు చౌదరి అంకుబాయ్ అలియాస్ అనిత యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా అంకుబాయ్ కుటుంబ సభ్యుల ప్రస్తుతస్థితిగతులతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు నిత్యావసర సరకులతో పాటు దుస్తులను అందించారు.ఏదైనా ఆరోగ్య సమస్య ఏర్పడితే వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.వనం వీడి జనంలోకి వచ్చేలా చూడాలని,లొంగిపోతే ప్రభుత్వం నుండి అన్ని ఏర్పాట్లు చేస్తామని కుటుంబ సభ్యులకు తెలిపారు.ఎన్నో ఏళ్లుగా అజ్ఞాతంలో ఉండి,మావోయిస్టు పార్టీలో పని చేసి సాధించింది శూన్యమని,ఇకనైనా అంకుబాయి అజ్ఞాతం వీడి జనంలోకి రావాలని, ప్రస్తుత రోజుల్లో మావోయిస్టులకు ప్రజాదరణ తగ్గిందని ఇవే కాకుండా అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టులు ఆరోగ్య సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు.ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదురుకాల్పుల్లో హతమయ్యారని,అదేవిధంగా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే వారిపై ఉన్న రివార్డ్ పాటు,ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు అందేలా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రజలు,యువత చెడు వ్యసనాలకు,అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. గ్రామస్తుల యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు.సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంతా త్వరగా పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం గ్రామంలోని నిరుపేదలకు చీరలు,నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డిఎస్పి రామనుజం, కాగజ్నగర్ రూరల్ సీఐ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, పెంచికల్ పెట్ ఎస్సై కొమురయ్య, ఆర్.ఎస్.ఐ ఓదేలు, ఇతర పోలీస్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**గుడిహత్నూర్: ఫిబ్రవరి 7 మేజర్ సూర్య న్యూస్**

మండలానికి చెందిన కాంగ్రెస్ ఎంపీటీసీ అంకత్ సవిత రవీందర్



దంపతుల కుమార్తె నిఖిత వివాహం మన్నూర్ ఎస్ కన్వెన్షన్ గార్డెన్ లో శుక్రవారం జరిగిన శుభాకాంక్షలు అనిల్ జాదవ్ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులందరికీ కలిసి శుభాకాంక్షలు అందించారు ఎమ్మెల్యే వెంట టిఆర్ఎస్ నాయకులు తిరుమల గౌడ్, గజానంద్ పటేల్, సంజీవ్ ముండే, రమేష్ జాదవ్, దోమకొండ సుధాకర్, భీంరావు, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

**లక్ష్మణచందా, ఫిబ్రవరి 7,సూర్య మేజర్ న్యూస్.**

నులిపురుగుల నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలని హెల్త్ డిపార్ట్మెంట్ మెడికల్ ఆఫీసర్ ప్రత్యుష తెలపడం జరిగింది. శుక్రవారం లక్ష్మణచందా మండల పరిషత్ కార్యాలయం లొ జరిగిన సమావేశంలొ ఆమె మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం జరపాలని సూచించారు. కార్యక్రమంలొ 1 సం, పిల్లల నుండి 19 సం.ల వయస్సు గల ప్రతి ఒక్కరికి "అల్బెండజోల్ " టాబ్లెట్స్ పంపిణి చేయాలనీ, 10 తేదీన వేసుకొనివారికీ మళ్ళీ ఫిబ్రవరి 17 వ తేదీన ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలొ మెడికల్ ఆఫీసర్ ప్రత్యుష,ఎం.పీ.డీ.వో రాధా రాథోడ్, ఎం.పీ.ఓ అమీర్ ఖాన్, హెల్త్ డిపార్ట్మెంట్ ఏ.ఎన్.ఎంలు, సూపర్వైజర్లు,అంగన్వాడీ టీచర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా "శుక్రవారందేవి"అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం

**లక్ష్మణచందా, ఫిబ్రవరి 7,సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని పిచరా గ్రామంలొ నూతనంగా నిర్వహించిన శుక్రవారం దేవి అమ్మవారి ఆలయం ఘనంగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. గ్రామస్తులు దేవతా మూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రతిష్టించారు.మహిళలు అమ్మవారికి భక్తి శ్రద్దలతో పూజలు జరిపి



నైవేద్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలొ వి.డి.సి సభ్యులుమల్లేష్,భూమన్న,శ్రీకాంత్,యం.రాకేష్,లింగన్న,ముత్యం,రాజేశ్వర్ గ్రామస్తులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జింజుపల్లి నర్సింగ్

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 07, సూర్య మేజర్ న్యూస్:**



తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం కరీంనగర్ లో నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు కమలాకర్ మాట్లాడుతూ సంఘం బలోపేతం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న షెడ్యూల్ కులాలను ఐక్యం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా పని చేయాలని సంఘంలో ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సంఘం బలోపేతం చేయడం కోసం గతంలో విద్యార్థి యువజన సంఘాలు ప్రజా పోరాటాలలో కీలకపాత్రను పోషించి ఉమ్మడి రాష్ట్రానికి నాయకత్వం వహించిన మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కు చెందిన జింజుపల్లి నర్సింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించి నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ మాట్లాడుతూ నా పట్ల విశ్వాసంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు కమలాకర్కి ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్రంలోని షెడ్యూల్ కోసం నా వంతు కృషి తప్పకుండా చేస్తానని సంఘం బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## నిషేదిత గుడుంబా స్వాదీనం -మహిళపై కేసు నమోదు

**పెంబి, ఫిబ్రవరి 7,సూర్య మేజర్ న్యూస్:**



నిషేధిత గుడుంబా (నాటుసారా)ను అమ్ముతుండగా పట్టుకొని మహిళపై కేసు నమోదు చేసినట్టు పెంబి ఎస్సై ఎం. హనుమండ్లు తెలిపారు. పెంబి మండల కేంద్రం పెంబి తండా గ్రామానికి చెందిన మహిళ తన ఇంటి ముందు శుక్రవారం సాయంత్రం గుడుంబాను అమ్ముతుండగా పట్టుకొని 15 లీటర్ల గుడుంబాను స్వాదీనం చేసుకొని, 30 లీటర్ల గుడుంబా తయారీకి సిద్ధంగా ఉన్న బెల్లం పానకంను ధ్వంసం చేసినట్లు తెలిపారు.

## ఇచ్చోడ బస్టాండ్‌లో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు కార్యక్రమం

**ఇచ్చోడ, ఫిబ్రవరి 07, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని బస్టాండ్ లో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు కార్యక్రమం చేయడం జరిగింది.సేఫ్టీ గురించి వివరించి చెప్పడం జరిగినది.రోడ్డు దాటేటప్పుడు ఇటు అటు చూసుకొని జాగ్రత్త దాటాలని చెప్పడం జరిగినది. ఏ వెహికల్ అయినా ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఇటు అటు చూసుకొని ఓవర్టేక్ చేయాలని చెప్పడం జరిగింది. అలాగే సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదు, ఆల్కహాల్ తీసుకొని డ్రైవింగ్ చేయకూడదు,టూవీలర్,గాని ఫోర్ వీలర్, గానీ నడిపించేటప్పుడు ఎదురు వచ్చే వెహికల్ చూసిన తర్వాతనే ఓటెక్ చేయాలని చెప్పడం జరిగినది. ఈ ప్రోగ్రాం లో టీ. ప్రేమ్ సింగ్ ,డి.సీ సేఫ్టీ వార్డెన్ అలాగే ప్రయాణికులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విజయం వెనుక ఉన్న అదృశ్య శక్తి రమాబాయి - ఆత్రం సుగుణక్క

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 7,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ పట్టణంలోని అశోకబుద్ధ విహారంలో రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క రమాబాయి ఫొటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ మాతా రామాబాయి అంబేద్కర్ త్యాగాల తల్లి అని కొనియాడారు.ఒక మహిళ వెనుక మగాడు ఉంటాడని మనం వాడుకునే పదం, ఈ దంపతుల విషయంలో మాత్రం మగాడి వెనుక మహిళ ఉందని చెప్పుకోవలసిన అవసరం ఉందని తెలిపారు.అంబేద్కర్ విజయం వెనుక ఉన్న అదృశ్య శక్తి రమాబాయి అని చెప్పారు.పేడ పిసికి పిడకలు కొట్టి తన భర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చదువుల కోసం డబ్బులు పంపించిన గొప్ప మహిళ అని అన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ జాతికి చేసిన సేవలు,రాజ్యాంగంలో కల్పించిన హక్కులు,రిజర్వేషన్లు,మనం అనుభవిస్తున్న ప్రతి ఒక్క దాని వెనుక మాతా రమాబాయి అంబేద్కర్ త్యాగం ఉందని తెలిపారు.ఆమె చేసిన త్యాగాలు చిరస్మరణీయమని,మహిళలు,యువతులు ఆమె అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. రాజకీయ లబ్ధి కోసం రాజ్యాంగాన్ని మార్చడానికి బీజేపీ ప్రయత్నాలు చేస్తుందని,ఇటీవల కేంద్ర మంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో మాట్లాడిన మాటలు రాజ్యాంగాన్ని కించపరిచేలా ఉన్నాయని,మహిళలు ముందు వరుసలో ఉండి ఉద్యమించినప్పుడే ఓట్ల విప్లవం వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రామాబాయి అంబేద్కర్ మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక యాత్రకు వెళ్లిన మండల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు.

**పెంచికల్పేట్,ఫిబ్రవరి 7 సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్పేట్ మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రధాన మంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ స్కూల్. విద్య వైజ్ఞానిక యాత్రలో భాగంగా తేదీ 6 ఫిబ్రవరి 2025 రోజున జడ్పీ ఎస్ ఎస్ పాఠశాల విద్యార్థులను మహారాష్ట్రలోని బొటానికల్ గార్డెన్ సందర్శించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని అనేక విషయాలు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయనిర్మల,ఉపాధ్యాయులు యాదగిరి బడేసాహెబ్ గంగా భవాని లక్ష్మీ సంతోష్ భారతి ఆషాబ్ ఈశ్వరరావు ధనరాజ్ ఆత్మారామ్ సాదియా భాగ్యశ్రీ ,అమ్మ ఆదర్శ కమిటీ వివో స్వప్న పాల్గొన్నారు.




## యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి- ఎస్ ఐ

**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 7, సూర్య మేజర్ న్యూస్**

ఎస్ ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్టి కాలనీ యువకులకు వాలీబాల్ కిట్టును ఎస్ఐ ఇస్లావత్ నరేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతోపాటు వ్యక్తుల మధ్య పోటీతత్వం పెంచుతాయని క్రీడలవల్ల యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని తెలిపారు. యువతను నియోజక వర్గానికి ఆదర్శంగా తీర్చిదిద్దే విధంగా గత కొన్ని సంవత్సరాల నుండి శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటి అధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహిస్తూ క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని అందిస్తున్న యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్‌ను యూత్ సభ్యులను ఎస్ఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమ్రం పరదేశి, యూత్ సభ్యులు జాగరి శ్రీశైలం, విలాస్, యువ నాయకులు జుమిడి సాగర్, దినేష్, దోంగ్రి సంతోష్,మున్నాభాయ్,నాగేష్,హరీశ్, ప్రభాకర్,గ్రామస్తులు, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించిన అధికారి

**సారంగాపూర్, ఫిబ్రవరి 7, సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల్ బిరవెల్లి గ్రామంలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి బి.వి. రమణ ఆయిల్ పామ్ తోటలను పరిశీలించి. రైతులకు ఎరువులు నీటి యాజమాన్యం గురించి వివరించారు. ఉద్యాన శాఖ నుండి ఇచ్చిన బిందు సేద్య పరికరాలను పరిశీలించి అవగాహన కల్పించారు. వీరి వెంట అధికారి మౌనిక, ఆయిల్ పామ్ క్లస్టర్ ఆఫీసర్స్ శేఖర్, కృష్ణరైతులు ఉన్నారు.



## నిర్మాణాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**జైనూర్ ఫిబ్రవరి 7 సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన నిర్మాణాల పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు



చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామపంచాయతీలో కొనసాగుతున్న సి. ఎస్. సి. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించి నిర్దేశిత సమయంలోగా పూర్తిచేసే విధంగా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల, మూత్రశాలలు, త్రాగునీటి సౌకర్యం, పరిసరాలు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా డైట్ చార్జీలను పెంచి నూతన మెనూను అమలు చేస్తుందని, ఈ క్రమంలో సకాలంలో విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలని, పదివ తరగతి వార్షిక పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని, అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించి నాటేందుకు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను పెంచాలని, ఆయా శాఖలకు కేటాయించిన ప్రకారంగా మొక్కలను అందించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు సకాలంలో పోషకాహారం అందించడంతో పాటు ఇష్టపడి చదివేలా వినూత్న పద్ధతులలో చదువు అలవాటు చేయాలని తెలిపారు. తదనంతరం ఆశ్రమ బాలుర పాఠశాలను సందర్శించి త్రాగునీటి వసతి, మూత్రశాలలు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠ్యాంశాల బోధన అంశాలపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లులు పంపిణీ

**తలమడుగు ఫిబ్రవరి 7 సూర్య మేజర్ న్యూస్ :**

పుట్టినరోజు సందర్భంగా మా పాఠశాల విద్యార్థులకు ప్యాడ్స్‌ను పంపిణీ చేయడం ఆనందంగా ఉందని ఎంఈఓ వెంకట్ రావు అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బ్లూ బీమ్ యూత్ సభ్యులు అయినటువంటి మామిడి అశోక్ తన పుట్టినరోజు సందర్భంగా తన చదువుకున్న పాఠశాల కు తన వంతుగా 10వ తరగతి చదువుతున్న దాదాపు 80 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ లను అందజేయడం జరిగింది. మా యూత్ సభ్యులుగా తన పుట్టినరోజును పాఠశాలలో జరుపుకొని తనవంతుగా విద్యార్థులకు పరీక్ష ప్యాడులను అందజేసినందుకు మా యూత్ సభ్యుడు అయినందుకు గర్వపడుతున్నామని యూత్ అధ్యక్షులు ప్రేమేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీధర్, రాజేందర్, సుమలత యూత్ సభ్యులు అరవింద్,శివమణి,రాజు,వినయ్,సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశురాం

**భైంసా టౌన్,ఫిబ్రవరి 07,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ప్రాక్టికల్ పరీక్షలను నిర్మల్ జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశురాం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రానున్న వార్షిక పరీక్షలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు రవికిరణ్,గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,ఎగ్జామినర్ సంధ్య తదితరులు ఉన్నారు.



## విద్యాశాఖ ఏడి ఎస్ వేణుగోపాల్ గౌడ్‌కు ఘన సన్మానం

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 7,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి ఎ.డిగా పదోన్నతి పై వచ్చిన ఎస్ .వేణుగోపాల్ గౌడ్ ని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలని పరిష్కరించాలని బీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అన్ని రకాల పాఠశాలలో చదువుతున్నటువంటి బీసీ విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని, అలాగే జిల్లా అధ్యక్షులు చిక్కాల దత్తు, ప్రధాన కార్యదర్శి కలాల శ్రీనివాస్ కోరారు.ఈ సన్మాన కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నర్సా గౌడ్ , అధికార ప్రతినిధి కాసర్ల శ్రీనివాస్, మొదటి ఉపాధ్యక్షులు మేకల అశోక్ , ఉపాధ్యక్షులు సత్యనారాయణ, మొదటి సెక్టోలర్ అధికారి జెట్టి నారాయణ ,డి.ఈ.ఓ కార్యాలయ సి.సి. రాజేశ్వర్ , జూనియర్ అసిస్టెంట్ సతీష్ పాల్గొనడం జరిగింది.

## వెనుక నుండి గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

**అదిలాబాద్(గుడిహత్నూర్)ఫిబ్రవరి7,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని సీత గొంది అదిలాబాద్ మధ్య జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి చెందినట్టు ఎస్సై మహేందర్ తెలిపారు స్థానికులు మరియు ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం అదిలాబాద్ పట్టణంలోని న్యూ కుమ్మరవాడ చెందిన అల్లడి దత్తు 25, దివ్య చక్ర వాహనంపై ఆదిలాబాద్ వెళ్తున్న క్రమంలో సీత గొంది మృతి తెలియని వాహనం ఢీకొట్టడంతో దత్తు అనే యువకుడు అక్కడే అక్కడే మృతి చెందాడు మరొకరు గాయాలతో పడి ఉన్నాడు ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు

## బదిలీ వర్కర్ లు జనరల్ మజ్దూర్ ఉద్యోగులుగా హోదా మార్పు

**నస్పూర్, ఫిబ్రవరి 7, సూర్య మేజర్ న్యూస్:**

జై సల్మార్ రాజస్థాన్‌లో జరిగిన రెండవ స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశంలో శుక్రవారం సింగరేణిలో పనిచేస్తున్న బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్, కార్మికులకు హోదా మార్పు చేస్తూ జనరల్ అసిస్టెంట్ గా త్వరలో ఉత్తర్వులు రాబోతున్నాయని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ కార్మికులు సంస్థ పుట్టినప్పటి నుండి ఇప్పటివరకు స్పందించని కార్మిక సంఘాల వైఖరిని గమనించాలని పేర్కొన్నారు. ఇది ఒక చారిత్రకమైన మార్పు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు నాతాడి శ్రీధర్ రెడ్డి, ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్, గూడ శ్రీకాంత్, జెల్ల తిరుపతి, కుంట రాజు, కిరణ్ కుమార్, రాజ్ కుమార్, కిషోర్, కిషన్, రామకృష్ణ, రాజేందర్, విజయ్ కుమార్ పాల్గొనట్లు పేర్కొన్నారు.

## దుకాణాల్లో పట్టుబడ్డ గుడుంబా సామాగ్రి.

**నార్నూర్ ,ఫిబ్రవరి 7,సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండల కేంద్రము శుక్రవారం ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారి కిరాణా దుకాణంలో గుడుంబా సామాగ్రి పట్టుబడిందని ఎక్సైజ్ అధికారి సిఐ మురళి తెలిపారు. సిఐ మురళి మాట్లాడుతూ నార్నూర్‌లోని కిరాణా షాపులలో నాగలకొండ వాసులు గుడుంబా సామాగ్రి కొనుగోలు చేస్తున్న క్రమంలో ఆకస్మిత తనిఖీ నిర్వహించి నిషేధిత సామాగ్రిని పట్టుకోవడం జరిగిందని దేనిలో కిరాణా దుకాణం యజమానులు సునీల్, సంతోష్, మరియు గుడుంబా తయారు చేసే ఆడే కాలురం, రాథోడ్ కవితా బాయి, రాథోడ్ షీలా బాయి, బలిరాం, సత్తు,మొత్తం ఏడుగురిపై కేసు నమోదు చేసి మండల తాసిల్దార్ వద్ద బ్యాండ్ వార్ చేయడం జరిగిందని తెలిపారు. తనిఖీ లో కానిస్టేబుల్ శ్రవణ్ కుమార్ గంగాధర్ సరిత ఉన్నారు.

## అనారోగ్యం కారణంగా రైలుకింద పడి మహిళ ఆత్మహత్య

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 7, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ భక్తికి చెందిన ఓ మహిళ అనారోగ్యాను భరించలేక రైలు కిందపడి శుక్రవారం ఆత్మ హత్యకు పాల్పడింది. బెల్లంపల్లి జీ ఆర్ పీ హెడ్ కానిస్టేబుల్ ఇళ్ళందుల రాజేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీకి చెందిన రాళ్ళ బండి శ్రీనివాస్, భార్య రాళ్ళ బండి భాగ్యవతి (45)గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుందని తెలిపారు. దీంతో శు క్రవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో రోజువారీగా ఇంట్లో నుంచి వాకింగ్ కు వెళ్లిన భాగ్యవతి ఇంటికి తిరిగిరాలేదని పేర్కొన్నారు. ఉదయం ఏడు గంటల ప్రాంతంలో కన్నాల పాత రైల్వేగేట్ సమీపంలోని రైలు పట్టాలపై గుర్తు తెలియని రైలుకింద పడి ఆత్మత్యకు పాల్పడ్డట్టు తెలిపారు. భాగ్యవతికి ఇద్దరు పిల్లలు, భర్త శ్రీనివాస్ ఉన్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.